
సాయంత్రం ఏడుగంటలవుతూ వుంది— త్రివేణి బార్ వెనుక భాగాన వున్న తోటకాని తోటలో కుర్చీలు, టేబుల్స్-ఒక టేబిల్ చుట్టూ వున్న కుర్చీల్లో ఓ మిత్రుల బృందం.

# తెల్లకిరణం

మురళి



నీలంగా తెరలాగా పరచుకొన్న పల్చటికాంతి. నరాలను నాగుపాముల్లా చేస్తున్న నైట్‌క్వీన్స్ పరిమళం. గుండె డ్రమ్స్‌మీద మోగిస్తున్నట్లు ''ఒసిబిసా'' మధ్య మధ్య సెక్సీగా అమ్మాయిల అరుపులు.

ఆ స్థలాన్ని వదలడం యిష్టం లేనట్లు అక్కడే తిరగాడుతున్న సిగరెట్ల పొగ. అర్ధనగ్నంగా ఓ అమ్మాయి చిత్రం. ఆ కళ్ళల్లో ఆహ్వానపు సుడులు నీళ్ళకు బదులు విస్కీ త్రాగుతున్నట్లు తలలొంచేసిన పచ్చిక అక్కడక్కడా చిందర వందరగా పడేసిన తినుబండారాల కాగితాలు, సిగరెట్ల పెట్టెలు.

"వీడితో ఇదేరా? కరెక్టుగా అరున్నరకొస్తానన్నాడు. ఏడయింది ఏం చేస్తున్నాడో ఏమో."

"ఏముంటుంది—? భార్యామణిని బ్రతిమలాడ్తూ వుంటాడు పర్మిషన్ కోసం."

"అబ్బ బోరే కొడుతూ వుంది."

"తలంతా భారంగా తయారయింది."

అసహనంగా కదులుతున్నారు కుర్చీల్లో.

"మీరేం ఇదవకండి నేనో సంఘటన చెబుతాను- అదయ్యేలోపు వాడొచ్చేస్తాడు.

---

'తినగ తినగ వేము తీయనగును' అన్నట్లే తినగ తినగ తీపు చేదుకూడా కావచ్చా?

---

కాలక్షేపానికే కాక మెదడుకు మంచిమేత. వెరీ ఇంటరెస్టింగ్."

"ఏంటో చెప్పు" సంయుక్తంగా గొంతులు.

"ఓకే" అంటూ చెప్పడం ప్రారంభించాడు అతను.

"ఓ అయిదార్నెల వెనుకటి సంగతి. ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ కాకముందు కాకినాడలో మేం శ్రీనగర్ కాలనీలో వుండేవాళ్ళం. ఆ కాలనీ చాలా డీసెంట్‌గా వుండేది. అద్దె కాస్త ఎక్కువైనా, అర్ధ భాగం వద్దని ఎంత పోరు పెట్టినా మేం అక్కడే చేరాం. ఆ లొకాలిటీ చాలా బావుండేది. ఒకే వీధి. అటు,ఇటు రెండు వరుసల్లో ఇళ్లు. మా ఇంటి కెదురుగ్గా ఓ అందమైన మేడుండేది. అంతకు ముందున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఖాళీచేసి వెళ్ళిపోయాడు. ఓ నెల తరువాత అనుకొంటాను—

"ఏమండీ! మన ఎదురింట్లో అద్దెకు దిగారు తెలుసా" అంది మా ఆవిడ.

"ఎవరూ?" అని ప్రశ్నించాను.

"క్రొత్తగా లెక్చరర్‌గా జాయినయ్యారట. అతనూ, భార్యా" అంది.

ఇది జరిగిన రెండో రోజు నేను సైకిల్ తీసి ఆఫీసుకు పోవడానికి తుడుస్తున్నపుడు.

స్కూటర్ శబ్దం చెవుల్లో దూరగా అటు కేసి చూశాను-ఎదురిల్లు.

అతను స్కూటర్ స్టార్ట్ జేసి ఓ కాలు నేలకు ఆనించి భార్యతో మాట్లాడు తున్నాడు. ఆవిడ హేండిల్ పట్టుకొని అటు తిరిగి మాట్లాడుతూ వుంది. నా చూపు ఆవిడ వంపుల్లో చిక్కుకుంది.

అతను చాలా బావున్నాడు. ఎంత అందగాడంటే- తరువాత అతను వున్నపు డెపుడూ ఆ ఇంటి మీదకి చూపు పోనియ్యరాదనీ. స్కూటర్ శబ్దం ఏది వినబడ్డా బయటకు తొంగి చూడరాదని. కొందరను మానప్పీనుగులు వాళ్ళిళ్ళలోని ఆడవాళ్ళ కంతా ఆజలు జారీ చేశారన్నంత! మరిక ఆవిడ? ఇతనికేమాత్రం తీసిపోకుండా వుండేది. ఆవిడ వీధిలో వెళ్తుంటే చిత్తయి పోయ్యేవాళ్ళు యువకులు.

'పొగరు, గర్వం' అని అసూయతో నిష్కారణంగా అపనిందలు మోపారు ఆడవాళ్ళు.

ఆవిడ్ని అప్పుడప్పుడైనా చూసి తరించాలనుకొన్న యువకులంతా కలసి ఎప్పుడో, ఎక్కడో తెరవాలనుకొన్న 'యూత్ క్లబ్' కూడా తెరిచారు. వాళ్ళింటి కెదురుగ్గా ఓ తాటాకుల పందిరేసి. శరీరాన్ని గూర్చి పట్టించుకోని వాళ్ళంతా కూడా చాలా నీట్‌గా తయారవడం మొదలెట్టారు. ఆడవాళ్ళు అప్పులు చేసైనా క్రొత్త క్రొత్త సింగారాలు ప్రారంభించారు. వాళ్ళ మగవాళ్ళ చూపులు అటు కేసి చెదురుతున్నాయని. మా కాలనీ 'కాస్ట్ ఆఫ్ లివింగ్' చాలా పెరిగింది ఆ జంట దెబ్బతో.

"ఇంతకీ వాళ్ళ పేర్లు" మధ్యలో ప్రశ్న.

"ఆవిడ పేరు సుధాచంద్రప్రభ. అతని పేరు ప్రకాష్."

"తరువాత."

"తరువాత చాలా విషయాలు తెలిశాయి కాలనీ అంతా. అతను ఎమ్. ఎస్‌సి. ఉస్మానియాలో చేశాడు. క్రొత్తగా లెక్చరర్‌గా అప్పాయింట్ అయ్యాడు. ఆవిడ బి. ఏ. విశాఖలో చేసింది. ఇద్దరూ పెళ్ళి చూపుల్లో-ఆ అమ్మాయిని తప్ప వేరొకర్ని తెచ్చినా నేను చేసుకోను అని యితనంటే. ఆవిడకూడా అదే అర్థం వచ్చేటట్టు "యేమమ్మా నచ్చాడా?" అని వాళ్ళమ్మ అడిగినపుడు తల వూయించి. ఓ చిర్నవ్వును పెదాలపై పూయించి తలుపుచాటుకు తప్పుకుందట. పెళ్ళయి సంవత్సరం దాటింది అప్పటికి.

వాళ్ళిద్దరిమధ్య గొప్ప ప్రేమ. ఒకర్ని విడిచి మరొకరు వుండలేనంత. ఎవర్ని పట్టించుకొనేవాళ్ళు కారు. వాళ్ళే మో-వాళ్ళ ప్రపంచమేమో. ఇద్దరూ సాయంకాలం డాబామీద కుర్చీలేసుకొని కూర్చొనేవాళ్లు. ప్రక్కనే టేప్ రికార్డర్- పాటలు- కాఫీ సరంజామా - కాఫీ తాగుతూ-పాటలు వింటూ నవ్వుతూ, త్రుళ్ళుతూ గడిపేవాళ్ళు. అప్పుడప్పుడూ సినిమాలు, షికార్లు- అంతే.

వాళ్ళింటి ఆవరణలోనే ఓ చిన్న యిల్లుండేది. ఆ ఇంట్లో రామానుజం వుండేవాడు అద్దెకు. అతనూ, వాళావిడ, ఇద్దరు పిల్లలూ వుండేవాళ్ళు. అతను ఓ చిన్న ఆఫీసులో మేనేజరు. చాలా అమాయకుడు. ఎవ్వరితోనూ మాట్లాడే రకంకాదు. చాలా రిజర్వ్‌డ్. చుట్టుప్రక్కల వాళ్ళ పేర్లు కూడా తెలియనంత అమాయకుడు. సన్నగా పొడవుగా వుండేవారు. ఇంటినించి బయల్దేరితే ఆఫీసులోనే తలెత్తడం- తను వేరే

## మల్లెపందిరి

### చెఱకుం తుద వెన్ను బుట్టిన....


చెరకుకు తీపెల్లి చెరుస్తుందట. ఒక తండ్రి ధనమో, ఖ్యాతో గడిస్తే, ఒక తనయుడు మంట కలుపుతాడు. తనను చెరిచే యీ చెడు లక్షణం తనలోనే పుడుతుంది కాబోలు.

"అగ్నిలోనుంచే పొగ బయల్దేరి మేఘాల్తో స్నేహంచేసి వర్షం కురిపించి ఆ అగ్నిని తుదముట్టిస్తుంది. అలాగే ఒక దుష్టస్వభావుడు కూడా అదృష్టవశాత్తూ గొప్పవాళ్ళ పజ్జనజేరి తరుచు తన బంధువులనే తిరస్కరిస్తూ ఉంటాడు" అంటున్నాడొక అజ్ఞాత కవి.

ధూమః పయోధరపదం కథమ ప్యవాప్య
వర్షాంబుభి శ్శమయతి జ్వలనస్య తేజః
దైవా దవాప్య కలుషప్రకృతి ర్మహత్వం
ప్రాయః స్వబంధుజనమేవ తిరస్కరోతి ॥

పెద్ద ఉద్యోగం పొందాక తలిదండ్రులనే నౌకర్లుగా చూడడం ఇలాటిదేకదా?

—సౌభరి



**1981 సినిమా డైరీ**

ఇందులో తెలుగు, హిందీ నటీనటుల అడ్రసులు (ఫోను నంబర్లతో సహా) కలవు

కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు రు.2/- ఎం.ఓ. చేయండి. డబ్బు కవరులో పెట్టి పంపకండి.

**వై.కె. మూర్తి**
దాసరి వారి వీధి, విజయవాడ-2.

SUVARNA

## కావలెను

పాక్షిక సమయంలో శక్తి సూటింగ్ షర్టింగ్ మరియు చీరల అమ్మకం అభివృద్ధి చేయుటకు జీతం లేదా కమీషన్‌గా నెలకు రు. 700/- సంపాదించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత సాహిత్యం మరియు శాంపిల్స్ కోసం దరఖాస్తు చేయండి.

**SHAKTI TEXTILES AGENCY (AJ)**
**Post Box No-1138, Delhi-110 006**

ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Address
**Jeevan Kalyan (B.D-8)**
(P. O) Katri sarai (Gaya)

**దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం!**



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు, హెర్నియా. చర్మవ్యాధులకు, ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

**డా॥ దేవర,**
5/1, బ్రాడీపేట, గుంటూరు-2
బ్రాంచిలు: 26. నార్త్‌బోగ్‌రోడ్, మద్రాసు-17. మార్వాడిగుడివద్ద, తెనాలి.

ఊరికి బయల్దేరుతున్నప్పుడు యెవరిభార్య అయినా "రామానుజాన్ని తోడు వుండమంటానండి" అని అన్నా ఏ భర్తా సందేహ పడనంత సద్గుణుడూ. అందగాడూను.

సుధాచంద్రప్రభను క్లోజప్‌లో చూడాలనుకొనే వాళ్ళు అతనితో ఏదో పనిమీద వెళ్ళినట్లు వెళ్ళి మాటల మధ్యలో —

"ఆ ప్రక్కనేది ఏమందమండీ" అంటే పెదవి విడీవిడనంతగా నవ్వేసి వూరుకొనేవాడు.

క్రమంగా వాళ్ళను మరచిపోయింది మా కాలనీ. ఆ జంటను గూర్చి ముచ్చటించడం కూడా తగ్గిపోయింది. ఆవిడ చూపు ఇటుకేసి వాలడం లేదని నిరుత్సాహపడి 'యూత్ క్లబ్' మాయమయ్యింది. ఆమె మొగుడుతో. తమను పోల్చుకొని లాభం లేదని అటువైపు వెళ్ళడం మానేశారు రసికులు.

ఇలా వుండగా ఓరోజు. ఓ న్యూస్‌తో మా కాలనీ బ్రద్దలయింది. అందరూ భోజనాలు, ఆఫీసులు మరచి ఆ విషయాన్నే సుదీర్ఘంగా చర్చించుకొంటున్నారు. ఆరోజు ఎవరైనా పనిజేశారంటే ఇద్దరే ఇద్దరు- ఒకరు రామానుజం, మరొకరు ప్రకాష్.

జట్లు జట్లుగా కూర్చొని కారణాలకై మైక్రోస్కోప్‌లతో వెదుకుతున్నారు. ఎవ్వరికీ ఏమీ అంతు పట్టడంలేదు. ఆ మిస్టరీ మిస్టరీగానే వుండిపోయింది. ఎనలైజ్ చెయ్యడం ఆడవాళ్ళకు కూడా అసాధ్యమైంది. ఆ వార్త మాత్రం నిజం. పుకారు యేమాత్రంకాదు. ఆశ్చర్యంతో అందరి ముఖాలూ వెదల్పయ్యాయి. ఆ రాత్రి యెవ్వరైనా నిద్రపోయారంటే వొట్టు."


"ఇంతకీ ఏం జరిగింది ?"

"ఏమిటంటే సుధాచంద్రప్రభ రామానుజంతో సంబంధం పెట్టుకొంది."

"ఆఁ" వింటున్న అందరూ ఒకేసారి బిగదీసుకుపొయ్యారు.

"ఏంజూసి అతన్ని చేరిందా అనే మా చర్చంతా. తల్లక్రిందులా ఆలోచించినా అర్థంకాలేదు.

ఆవిడకేమయినా తక్కువైందా అంటే అదీ లేదు. అతను ఆమెను ఏమాత్రం నిర్లక్ష్యం చేసేవాడుకాదు. అంగందృష్ట్యా అయితే రామానుజం అందగాడేకాదు. అతనితో పోలిస్తే.... పోల్చడమే ఓ బుదితక్కువ పనవుతుంది. పోనీ ఆకారపుష్టి మాత్రమే అనుకోవడానికీలేదు. అతని పూర్వచరిత్ర ప్రకారం, రామానుజం స్థితిమంతుడ అంటే-కాదు. ఆవిడ మానసికంగానూ, శారీరకంగానూ యెలా మా




తృప్తి పొందకపోవడం అంటూలేదు. మరిక రామానుజంతో యెందుకు సంబంధం అని కారణాలు కనబడక కాలనీ అంతా విషాద సముద్రంలో మునిగున్నపుడు నాకిక్కడికి ట్రాన్స్‌ఫర్ అయింది. అంతే. నే వచ్చేశాను- తరువాత మా ఫ్రండ్ నాకు వుత్తరం వ్రాస్తూ "సుధాచంద్రప్రభ. రామానుజానికి 'గుడ్‌బై' కొట్టేసిందనీ. ఆ కొద్దికాలానికే ఎందుకలా ప్రవర్తించిందన్న ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయిందని" వాపోయాడు అదే నాకూ అర్థంకాలేదు."

వాళ్ళ బుర్రలు కూడా మేల్కొన్నాయ్:

"అంతుబట్టడమే లేదు."

"ఎందుకలా చేసిందబ్బా...."

"సారీ బ్రదర్స్! కాస్త ఆలస్యమైంది."

"కాస్తేనా ! ఇంత లేటయితే"

"సరే పార్టీ మొదలెడదాం."

"ఇంతకీ ఏం తీసుకొందాం."

"మామూలేగా ! క్వీన్ ఆఫ్ క్వీన్స్."

"ఒద్దు బ్రదర్ ! ఎప్పుడూ అదేనా."

"అంతకన్న మంచి క్వాలిటీ దొరకదిక్కడ."

"క్వాలిటీ కోసం కాదు. జస్ట్ ఫర్ ఛేంజ్."

"అవును-బోర్ కొట్టింది. క్వీన్ ఆఫ్ క్వీన్స్"

"ఐతే మేక్‌డోల్వ్స్"

"ఈ క్వీనేకాదు ; ఆ క్వీనూ అంతేనేమో" అన్నాడు అంతవరకు మౌనంగా వింటున్న తను. ఎక్కడో చూస్తూ.

కానీ ఆ మాటలు ఎవ్వరూ పట్టించుకో లేదు కారణం అప్పుడే బేరర్ "మేక్‌డోల్వ్స్" తెచ్చాడు గనుక. ●